AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.32/ఎస్.పి/తెలంగాణ తేది: **02-11-2020**

జిల్లా అధ్యక్షులు / కార్యనిర్వాహక అధ్యక్షులకు

ఆత్మీయ సాయిరాం!

## వేదం శిక్షణా తరగతులు — (ఆన్ లైన్లో)

మన ప్రియతమ స్వామి తమ అవతార ప్రధాన ఉద్దేశ్యం "వేద సంరక్షణ, విద్వత్ పోషణ, ధర్మ సంస్థాపన, భక్త రక్షణ" అని ప్రకటించడం వేద పఠనానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం మనకు తెలిసినదే.

మన రాష్ట్రములో వివిధ సమితులలో, మందిరాలలో వేద పారాయణము, శిక్షణ తరగతులు గురువుల, నేర్చుకొనువారి లభ్యతనుబట్టి జరుగుతున్నాయి. శ్రీ సత్యసాయి సంయుక్త శృతి శ్రేణి జాతీయ కార్యక్రమములో భాగముగా, యువతకు మరియు రాష్ట్రములో మహిళలకు, పురుషులకు వేరువేరుగా పది పది బృందాలుగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయి అన్న విషయము అందరికీ తెలిసినదే. అలాగే బాలవికాస్ గురువులకు కూడా ప్రత్యేకముగా దాదాపు **6** బృందాలుగా శిక్షణ తరగతులు నిర్వహింపబడుతున్నాయి.

చాలా మంది ఔత్సాహికులు నేర్చుకోవడానికి అవకాశము కల్పించమని అడుగుతున్నారు కాబట్టి , వయోపరిమితి లేకుండా నేర్చుకోవాలి అనుకునే ఔత్సాహికుల కోసము "నిత్యం వేదం శిక్షణా తరగతులు" స్వామి ప్రేరణ, సంకల్పములతో నిర్వహించుకోవడానికి అవకాశము కలిగిందని ఆనందముగా తెలుపుచున్నాము ...

- రెండవ పేజీ

నవంబరు **16** తేదీ నుండి అనగా దీపావళి పండుగ తరువాత కార్తీక శుద్ధ పాడ్యమి నాటినుండి ప్రతిరోజు ఉదయం **6.15** నుండి **7.15** వరకు వేదం శిక్షణా తరగతులు రాష్ట్ర వేదం విభాగము వారి ఆధ్వర్యములో జరుపబడుతాయి. నేర్చుకొనదలచినవారు రాష్ట్ర వేదము కో-ఆర్డినేటర్ ఫణీంద్ర గారికి **9642622662** - వాట్సాప్ ద్వారా - మీ పేరు, వయసు, సమితి, జిల్లా ఫోన్ నంబరు వివరములు నవంబరు **10** తేదీ లోపల నేరుగా తెలియపరచగలరు. వారు లిస్ట్ పూర్తి అయిన పిమ్మట అందరు జిల్లా అధ్యక్షులకు / కార్యనిర్వాహక అధ్యక్షులకు పూర్తి వివరములు పంపించెదరు.

నేర్చుకోవడానికి ముందుకు వచ్చిన వారి సంఖ్యను బట్టి తరగతుల విభజన మొదలగునవి రాష్ట్ర వేదం విభాగము వారు చేసెదరు.

రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు, జిల్లా పదాధికారులు ఈ విషయము అందరికీ తెలియజేయగలరు. సంస్థ సభ్యులు ఈ అవకాశమును సద్వినియోగపరచుకుని, శ్రీవారు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చు వేద పోషణలో పాలుపంచుకొనవలసినదిగా మనవి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్